

● ఇంద్రవెల్లి మండలంలో కంకర తేలి కనిపిస్తున్న డ్రైనేజీ పనులు


● తలమడుగు మండలంలో అధ్వానంగా సీసీ రోడ్డు పనులు



● తలమడుగు మండలంలోని ఓ గ్రామంలో కొనసాగుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిర్మాణ పనులు

నాణ్యత.. నగుబాటు!

- జిల్లాలో అధ్వానంగా మారిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులు
- పలు గ్రామాల్లో క్యూరింగ్ లేక పగుళ్లు తేలి కనిపిస్తున్న నిర్మాణ పనులు
- సుమారుగా 40కి.మీ.ల మేర కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం
- కొన్ని గ్రామాల్లో వేసిన సీసీ రోడ్ల పైనే మళ్లీ సీసీలు వేసి బిల్లులు జేబులో వేసుకున్నట్లు ఆరోపణలు
- స్థానిక నేతలతో పంచాయతీరాజ్ శాఖ అధికారుల కుమ్మక్కు
- ఈనెల 31తో ముగియనున్న గడువు సమయం
- పత్తాలేని అధికారులు.. పర్యవేక్షణ కరువు
- జిల్లావ్యాప్తంగా ఈయేడు రూ.38 కోట్ల నిధులతో మొత్తం 691 పనులు




ఆదిలాబాద్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల నాణ్యత నగుబాటుగా మారాయన్న ఆరోపణలు వస్తున్నాయి. గడువు సమయం ముంచుకు రావడంతో ఆదరబాదరగా పనులను చేపట్టడంతో అధ్వానంగా మారి కనిపిస్తున్నాయి. పది కాలాల పాటు పదిలంగా ఉండాల్సిన పనుల నాణ్యత.. మున్నాళ్ల ముచ్చటగా మారిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మించిన వారం రోజులకే కంకర పగుళ్లు తేలి దర్శనమిస్తున్నాయి. రాజుల పైన రాళ్లపాలు అన్న చందంగా సీసీ రోడ్లు, మురికి నీటి కాల్వల నిర్మాణం పనులు కనిపిస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా ఈ యేడు రూ.38కోట్ల నిధులతో 691 పనులను చేపట్టారు. సుమారుగా 40కి.మీల మేర సీసీ రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. కొన్ని గ్రామాల్లోనైతే వేసిన సీసీ రోడ్ల పైననే మళ్లీ సీసీలు వేసి.. బిల్లులు జేబులో వేసుకుంటున్నట్లు తెలుస్తుంది. స్థానికంగా అందుబాటులో ఉన్న ఇసుక, కంకరతోనే అడ్డగోలుగా పనులు చేపట్టడంతో పనుల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. మంజూరైన పనులను పూర్తి చేసేందుకు ఈ నెల 31తో గడువు సమయం ముగియనుంది. దీంతో రికార్డులను పూర్తిచేసి బిల్లులు ముట్టచెప్పేందుకు అధికారులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. నాణ్యత పేరిట పది శాతం నిధులను నిలుపుదల చేస్తున్నా.. ప్రయోజనం కనిపించడం లేదు. పనులను నాణ్యతగా చేపట్టని వారిపై చర్యలకు అధికారులు వెనుకాడుతున్నారు. ఎందుకంటే ఈజీఎస్ పనులను చేపట్టే వారంతా అధికార పార్టీకి చెందిన వారే కావడంతో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

కనిపించని క్యూరింగ్

ఏదో పనులు చేస్తున్నామా.. వదిలేస్తున్నామా.. అన్నట్లుగా అధికార పార్టీ నేతల తీరు కనిపిస్తుంది. పనులు చేపట్టిన మరుసటి రోజు నుంచి కనీసం పక్షం రోజుల పాటు తప్పనిసరిగా వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ క్యూరింగ్ చేయకుండానే వదిలేయడంతో కంకర పగుళ్లు తేలి కనిపిస్తున్నాయి. అలాగే సిమెంట్ పనుల్లో నాణ్యత లేకపోవడంతో రోడ్లన్నీ దుమ్ములేపుతున్నాయి. అసలే వేసవి కాలం.. ఆపైగా జిల్లాలో 38 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో సీసీ రోడ్లు, మురికి నీటి కాల్వల నిర్మాణం పనులు క్యూరింగ్ లేక బీటలు వారిపోతున్నాయి. అసలు వేసవిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టడానికి అనువైన సమయంకాక పోయినా.. అధికారులు హడావుడి చేయడంతో నేతలు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారు. గ్రామాల్లో ఉపయోగకరమైన పనులను చేపట్టాల్సి ఉండగా.. అన్ని చోట్ల సీసీ రోడ్లు, మురికి నీటి కాల్వల నిర్మాణం పనులే కొనసాగుతున్నాయి. ఇసుకకు బదులు కంకర డస్టు వాడకంతో పాటు స్థానికంగా దొరికిన ఇసుకను వాడడంతో నాణ్యత నామమాత్రంగా మారింది. సీసీ వేసిన మరుసటి రోజు నుంచి మట్టికట్టలు కట్టి నిండుగా నీటిని నింపి క్యూరింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి మట్టికట్టలు లేకుండానే ఉదయం సాయంత్రం వేళల్లో అడపదడప నీళ్లు చల్లడంతో ఏ మాత్రం ప్రయోజనం కనిపించడం లేదంటున్నారు. కొన్ని మండలాల్లో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా.. పట్టింపే కనిపించడం లేదంటున్నారు.

కన్నెత్తి చూడని అధికారులు

అధికారుల పర్యవేక్షణ లేకుండానే చాలా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. గడువు సమయం దగ్గర పడడంతో రాత్రీపగలు అనే తేడా లేకుండా పనులు చేపడుతున్నా.. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. పనులు పూర్తయ్యాయని నేతలు చెప్పడంతోనే అధికారులు రికార్డులను చేస్తూ.. బిల్లులను చెల్లించేందుకు సిద్ధమవుతున్నారు. సిబ్బంది కొరత, ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నామంటూ చెబుతున్నారు. అసలు నిబంధనల ప్రకారం సీసీ వేసే ప్రదేశంలో నేలను చదును చేసి ఆ తర్వాత పాలిథిన్ కవర్‌తో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా ప్లాస్టిక్ కవర్లు వేసి సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టిన దాఖలాలు కనిపించడం లేదు. నేల మట్టి పైననే నిర్లక్ష్యంగా సీసీ వేయడంతో నాణ్యత లేకుండా పోతోంది. నల్ల రేగడి ప్రాంతాల్లోనైతే ఏదైనా భారీ వాహనం వెళ్తే సీసీ కుంగిపోయే ప్రమాదం కనిపిస్తుంది. ఇదంతా అధికారులకు తెలిసినా.. తెలియనట్లుగానే వ్యవహరిస్తున్నారు. నేతలతో కుమ్మక్కవుతున్న కొందరు అధికారులు పర్సంటేజీలకు ఆశపడి పనుల వైపు కన్నెత్తయినా.. చూడడం లేదంటున్నారు. ప్రతి యేటా ఇదేతంతు కనిపిస్తున్నా.. చర్యలు తీసుకునేందుకు అధికారులు ఆసక్తి చూపడం లేదు. పనుల నాణ్యతపై ప్రశ్నిస్తే పర్సంటేజీలు ఎలా ఇవ్వాలంటూ అధికారులనే నేతలు బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎక్కడ ఉపాధి కూలీలను ఉపయోగించకున్నా.. జాబ్ కార్డుల పేరిట లేబర్ పేమేంట్‌లను అందిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధమే అయినప్పటికీ.. పీఆర్ అధికారులతో నేతలు కుమ్మకవుతూ రికార్డులను తారుమారు చేస్తూ బిల్లులను జేబులో వేసుకుంటున్నారు.





నాణ్యత ఉంటేనే బిల్లులు చెల్లిస్తాం

: మహవీర్, పీఆర్ ఈఈ, ఆదిలాబాద్

ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తాం. లేదంటే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పలు గ్రామాల నుంచి పిర్యాదులు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేపడుతున్నారు. పనుల పరిశీలన అనంతరమే బిల్లుల చెల్లింపులు ఉంటాయి. వేసవి కాలం కావడంతో క్యూరింగ్ తప్పని సరిగా చేయాలి. పనులు నాణ్యతగా చేపట్టకుంటే బిల్లులను నిలిపి వేస్తాం.



పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

● విద్యా శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్

జైనథ్, మార్చి 23: జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో గల పరీక్షల కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని విద్యా శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం జైనథ్ మండలంలోని గిమ్మా, పెండల్‌వాడ, జైనథ్ పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ పరీక్ష కేంద్రంలోని గదులలో కలియ తిరుగుతూ విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు జరగకుండా చూడాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఇందులో పెండల్‌వాడ, గిమ్మా, జైనథ్ చీఫ్ సూపరింటెండెంట్లు సూర్యకాంత్, మద్దిలన్మన్న, వీరేందర్‌లతో పాటు డిపార్ట్‌మెంటల్ అధికారులు పరీక్షల ఇన్విజిలెటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం

ఇచ్చోడ, మార్చి 23: ఎన్‌డీటీవీ ఇండియన్ ఆఫ్ ద ఇయర్ 2023-24 పురస్కారాల్లో భాగంగా మండలంలోని ముక్రా(కె) గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి గాడ్గె మీనాక్షి శనివారం ఢిల్లీలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దనకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం గర్వకారణంగా ఉందని మీనాక్షి తెలిపారు.



ఢిల్లీలో అవార్డును అందుకుంటున్న మీనాక్షి

విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

● గుడిహత్నూర్‌లో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాజార్షిషా ● గోండ్ హర్కపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



గుడిహత్నూర్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



గోండ్ హర్కపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ..

గుడిహత్నూర్, మార్చి 23: పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టర్ మండలంలో పర్యటించారు. మొదట మండల కేంద్రంలో మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించి గైర్హాజరైన విద్యార్థుల గురించి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో పరీక్ష రాసిన విద్యార్థులకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, టాయ్‌లెట్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా చూడాలని పరీక్ష జరిగే సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆ తరువాత మండలంలోని గోండ్ హర్కపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అక్కడే ఎంపీపీఎస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నాటికి పోలింగ్ బూత్‌లో ఓటర్లకు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం స్కూల్‌ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన రిజిష్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను డాక్టర్ శ్యామ్ సుందర్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులకు సక్రమంగా నిర్వహిస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై, ఎంపీవో సుధీర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్, తదితరులు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తులో..
సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

● జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం ● పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నెలవారి సమీక్షా సమావేశం ● పాల్గొన్న జిల్లా పోలీసు ఉన్నతాధికారులు

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 23: ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసులలో పురోగతిని త్వరగా సాధించి కోర్టులలో చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తులో సీసీ టీవీల పరిశీలన, సెల్‌ఫోన్ ఆధారంగా నేరస్థులను పసిగట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి నేరస్థులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తును కొనసాగించాలని సూచించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు కేసులో దర్యాప్తును పూర్తి చేస్తూ కోర్టులను చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల నేరస్థులను కోర్టులలో హాజరు పరిచి రెండు నెలల లోపు దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమైన కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గాంజా కేసులలో ప్రత్యేకంగా కోర్టు నిర్దేశించిన విధానం ప్రకారం దర్యాప్తును కొనసాగించాలని సూచించారు. కేసులలో సెల్‌ఫోన్ ఆధారితంగా ఫారెన్సీ లాబరేటరి కారణంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకుని త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా వర్టికల్స్‌పై సమీక్ష నిర్వహించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ బి.సురేందర్‌రావు, డీఎస్పీలు ఎల్.జీవన్‌రెడ్డి, పి.శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, సీఐలు కే సత్యనారాయణ, అశోక్, డి.సాయినాథ్, పి.చంద్రశేఖర్, కె.ఫణిదర్, పలువురు ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం



సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు



అంగన్‌వాడీ ఎదుట నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

'గ్రామస్థులకు సమాచారం లేకుండానే అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చారు'

నేరడిగొండ, మార్చి 23: మండలంలోని సావర్‌గాం గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని గ్రామస్థులకు ఎలాంటి సమాచారం లేకుండా రోడ్ సావర్‌గాంకు మార్చారని గ్రామస్థులు ఆరోపించారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి అంగన్‌వాడీ కార్యకర్త రాకపోవడంతో అనుమానం వచ్చి గ్రామస్థులు ఆరా తీయగా.. అంగన్‌వాడీ కేంద్రాన్ని రోడ్ సావర్‌గాం గ్రామానికి ఎవరికి సమాచారం ఇవ్వకుండా మార్చారని అంగన్‌వాడీకి చెందిన ఆయా తెలపడంతో గ్రామస్థులు సీడీపీవో, సూపర్‌వైజర్‌లకు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. దీంతో వారు ఎలాంటి సమాధానం ఇవ్వలేదని గ్రామస్థులు వాపోయారు. అయితే మా కేంద్రాన్ని ఇతర గ్రామానికి తరలిస్తే ఊరుకునేది లేదని గ్రామస్థులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యధావిధిగా తమ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద ఇందల్‌నాయక్, భీంరావ్, నారాయణస్వామి, శివలాల్, రాజేశ్వర్, వినోద్, ధారాసింగ్, లస్మన్న, తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నేరడిగొండ, మార్చి 23: అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో నరేందర్‌రాథోడ్ అన్నారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అధికారులు సమయ పాలన పాటించడం లేదని, అలాంటి వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఇందులో వైద్యాధికారి సద్దాం, సూపర్‌వైజర్ రాం నరేష్, సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ

ఉట్నూర్, మార్చి 23: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమ డబ్బు రవాణాను అరికట్టేందుకు మండలంలో వాహనాల తనిఖీలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా శనివారం ఎంపీపీ పంద్ర జైవంత్ రావు వాహనాన్ని కొత్తగూడ చెక్‌పోస్టు వద్ద ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు.

రంజాన్ వేళలు

ఆదివారం	సోమవారం
ఇఫ్తార్	సహర్
సా.6.34	ఉ.4.55



ఒక్క ఖర్జూరపు ముక్కనయినా సరే.. దానం చేసి నరకాగ్ని నుంచి నిన్ను నీవు కాపాడుకో..!!

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,10.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,1.30,4.40,7.50,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.20,4.00,7.30,10.30	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - బాలానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.10,4.20,7.30,10.40	సినిమాస్ - చందానగర్ 10.00,1.05,4.10,7.15,10.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,4.20,7.30,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.30,4.40,7.50,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,1.25,4.30,7.35,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,7.30,10.30
గలేరియా - పంజాగుట్ట 10.05,1.10,4.20,7.30,10.40	సుధా - శాలిబండ 11.00,2.05,5.10,8.15,11.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.00,4.00,7.00,10.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,1.30,4.40,7.50,11.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.55
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.30,4.30,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,4.00,10.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.10,4.20,7.30,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	టివోలి - సికింద్రాబాద్ 10.50,1.45,4.40,7.40,10.40
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.45,7.30,10.35
అట్రియమ్ - గచ్చిబౌలి 10.20,1.30,4.40,7.50,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30
		శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఎస్2 వోమ - మల్లాపూర్ 10.10,1.20,4.30,7.40,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,4.20,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,6.00,9.00	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తారాకరామ 70ఎంఎం - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	సాయిపూజా 70 - సూరారం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్

శ్రీనివాస 70 - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
సాయికృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ 70 - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట

తిరుమల - సూర్యాపేట
శ్రీనివాస - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
మనోజ్ 70 - దేవరకొండ
శ్రీనివాస 70 - చౌటుప్పల్
భద్రాద్రి 70 - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా 70 - హుజూర్‌నగర్

నిజామాబాద్ **ఖమ్మం** **మహబూబ్‌నగర్** **మెదక్** **రంగారెడ్డి** **కరీంనగర్** **నల్గొండ** **రాయచూర్**

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 వోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం

వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.00,9.00
అర్జున 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	అంజలి 70 - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 2.15,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.30PM	లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాట్కూరి 70 - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.మం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 2.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.15,8.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,4.20,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.20,7.15	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.20,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.35	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.35,4.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50,10.45	ఏషియన్ రాధిక - కాప్రా 1.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 7.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20,7.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.25pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,7.30,10.40
గలేరియా - పంజాగుట్ట 4.25,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00,10.50
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50,5.00,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.15,7.40	సినిమాస్ - చందానగర్ 5.00,10.50
పివిఆర్ - ముసారాంబాగ్ 4.25,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.10pm
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.40pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.30,6.45,10.00
అట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
ఎస్2 వోమ - మల్లాపూర్ 12.30,6.45,10.00	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm	టివోలి - సికింద్రాబాద్ 5.00,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15,10.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 9.15pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 9.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,7.10	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.45,6.15,9.45
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,7.30,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.30,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.15,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,4.30,10.40
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,10.00	
సుధా - శాలిబండ 8.00,10.10	
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.50	
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.20,10.20	

BHUVANESHWARI PICTURES

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్		
ప్రసాద్స్ నెక్లెస్ రోడ్	AMB గచ్చిబౌలి రోడ్	టివోలి
ఏషియన్ సినీమార్ట్ ఆర్.సి.పురం	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్	

PVR: ఫోరంమాల్ - కూకట్‌పల్లి, సెంట్రల్ - పంజాగుట్ట, ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్, ఎల్&టి - పంజాగుట్ట, ఐకాన్ - మాదాపూర్, ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి, అట్రియమ్ - గచ్చిబౌలి, ఆర్.కె - బంజారాహిల్స్, ముసారాంబాగ్, ఎర్రమంజిల్, ఎస్2 - మల్లాపూర్

INOX: జివికె - బంజారాహిల్స్, ఎంపి మాల్ - కాచిగూడ, జిఎస్ఎమ్ - మదీనాగూడ, నెక్లస్ - కావాడిగూడ

MIRAJ CINEMAS: శాలిని శివాని - కొత్తపేట, ఎ2ఎ సెంట్రల్‌మాల్ - బాలానగర్, సినీటౌన్ - మియాపూర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, గీత - చందానగర్

Cinépolis: సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి, డిఎస్ఎల్ - ఉప్పల్, మంత్రా - అత్తాపూర్, సుధ - శాలిబండ

ASIAN: రాధిక - కాప్రా, సినీస్క్వేర్ - ఉప్పల్, ఎమ్ క్యూబ్ - అత్తాపూర్, సినీప్లానెట్ - కోంపల్లి, శివగంగ - గడియన్నారం, స్వప్న - కాటెదాన్, ఎంజేఆర్ ముక్తా ఎ2 - నారపల్లి

ఏషియన్ షా షహెన్‌షా చింతల్ | మల్టీప్లెక్స్ విజయలక్ష్మి | ప్లాటినమ్ మూవీ టైమ్ గచ్చిబౌలి
తాళ్లూరి థియేటర్స్ ఇసిఐఎల్ ఎక్స్ రోడ్స్ | జిపిఆర్ కూకట్‌పల్లి

SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - నర్సాపూర్	తిరుమల 70ఎంఎం - గజ్వేల్
శ్రీదేవి 70 - హన్మకొండ	తిరందాస్ 70 - కరీంనగర్	వినోద 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వెంకటేశ్వర 70ఎంఎం - కోదాడ
గీతా - నిజామాబాద్	రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్	హరిహర క.మం - జమ్మికుంట
వేణుమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా	కృష్ణ టాకీస్ - నందిపేట
సినిమాస్ - ఆర్మూర్	రామకృష్ణ 70 - వనపర్తి	లక్ష్మి టాకీస్ - లింగలఘనపూర్
తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస టాకీస్ - అమంగల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.00
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	సంపూర్ణ - వనస్థలిపురం 11.00,6.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	రంగ 70 - జీడిమెట్ల 11.00,6.00
టివోలి 70 - సికింద్రాబాద్ 1.50,10.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 6.30,9.45	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 7.50,11.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాట్కూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.45,5.15,7.45,11.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.30,2.40,8.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.00,4.05,10.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.45,1.20,7.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.05,7.35,10.45	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.25,4.35,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,1.30,7.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 6.45,10.00	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.40,7.40,10.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,7.05,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,10.40
గలేరియా - పంజాగుట్ట 10.00,2.50,7.05,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.05,1.20,7.25	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.40,4.30,7.40,10.45
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,7.35,10.55	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20,7.50,11.00
పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,7.45,10.50	సినిమాస్ - బాలానగర్ 10.20,7.50,11.00
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	సినిమాస్ - చందానగర్ 10.30,7.50,11.00
అట్రియమ్ - గచ్చిబౌలి 10.45,7.35,10.45	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,7.45,10.45
ఎస్2 వోమ - మల్లాపూర్ 1.00,4.00,7.15	మూవీటైమ్ - అమీర్‌పేట 5.00,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.00,7.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 12.45,8.00
ఎం.పి మాల్ - కాచిగూడ 3.40,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,7.15,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.30,7.00,10.20	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.25,7.35	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.00,7.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,4.25,7.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,5.00,11.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,4.25,7.25,10.25
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,7.55	

ఈ నెల 27న గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ బర్త్ డే సందర్భంగా



మీ అభిమాన థియేటర్లలో



నేడే చూడండి
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00


లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.35am	సినిమాస్ - చందానగర్ 4.40pm
ఎస్2 వోమ - మల్లాపూర్ 1.05pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

శ్రీదేవి - హన్మకొండ	హరిహర 70 - జమ్మికుంట	వెంకటరమణ 70 - జడ్చర్ల
సత్య 70ఎంఎం - సూర్యాపేట	తిరుమల 70 - కరీంనగర్	పరమేశ్వరి 70 - కొత్తగూడెం
సత్యలక్ష్మి 70ఎంఎం - అచ్చంపేట	శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట	వాసవి 70ఎంఎం ఎ/సి - వైరా

కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.15am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.30pm
ఎస్2వోమ - మల్లాపూర్ 1.15pm	నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.15pm

శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ఎస్2 - వరంగల్	శివ సాయి 70ఎ/సి - విజా	నేషనల్ 70 ఎ/సి - కల్వకుర్తి	శ్రీనివాస 70 - హుజూర్‌నగర్
వెంకటేశ్వర 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	రామా 70ఎంఎం - వనపర్తి	వెంకటరమణ 70 - జడ్చర్ల
సాయిరాం 70 - ఖమ్మం	నటరాజ్ 70 - నిజామాబాద్	సివిఎస్ 70ఎంఎం - నల్గొండ	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
పరమేశ్వరి 70 - కొత్తగూడెం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	మ్యాటినీశోక 70 - గోదావరిఖని	కాకతీయ 70 - పరకాల
శ్రీనివాస 70 - నర్సాపూర్	భవానీ 70 ఎ/సి - కొత్తకోట	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస 70 - జగిత్యాల
			మౌర్య క.మం - నెక్కొండ

NTR CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.30am	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 6.05pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 7.15pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,7.15
గలేరియా - పంజాగుట్ట 1.50pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.50pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.10pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.45pm	సినిమాస్ - బాలానగర్ 8.10pm
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 7.40pm	సినిమాస్ - చందానగర్ 8.10pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.15
ఎస్2 వోమ - మల్లాపూర్ 7.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట 8.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	స్కైమాల్ - సనత్‌నగర్ 5.00pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.15pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55pm	

ఎస్2 - వరంగల్	శ్రీనివాస 70 - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	కె.జెఆర్ మాల్ - ఆర్మూర్
శ్రీదేవి మాల్ - హన్మకొండ	తిరుమల - సూర్యాపేట	గీతా - నిజామాబాద్	మిరాజ్ సినిమాస్ - రాయచూర్

DISTRIBUTION BY PVR INOX PICTURES

పాఠశాలలో సీలింగ్ ఫ్యాన్‌లు చోరీ



సాలెవాడ పాఠశాలలో సీలింగ్ ఫ్యాన్‌లు ఎత్తుకెళ్లిన దొంగలు

ఉట్నూర్, మార్చి 23: ఉట్నూర్ మండలం సాలెవాడ (కె) జ ఇల్లా పరిష్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి దొంగలు సీలింగ్ ఫ్యాన్‌లను దొంగలించారని ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. రమేష్ తెలిపారు.ఈ విషయమై ఉట్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు జాదవ్ రవికుమార్, శ్రీధర్, సంగీత, వినోద్, దినేష్‌లున్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నేరడిగొండ, మార్చి 23: నేరడిగొండ పట్టణ కేంద్రానికి చెందిన అశోక్‌గౌడ్, గంగారెడ్డి ఇటీవలే స్వర్గీయులైన విషయం తెలుసుకుని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ వారి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు స్థానిక ఎంపీపీ రాథోడ్‌సజన్, స్థానిక ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పండరి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్, సురేందర్, ప్రతాప్, సర్పంచ్ మహేందర్ తదితరులున్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు



తాండ్రాలో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

ఉట్నూర్, మార్చి 23: ఉట్నూర్ మండలంలోని తాండ్ర అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం ప్రోగ్రామ్ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తాండ్ర అంగన్‌వాడీకేంద్రంలో ఏర్పాటు చేసిన సీమంతాలు కార్యక్రమానికి ఏసీడీపీఓ వినూత్న, సూపర్‌వైజర్ కుమ్ర సంధ్యారాణిలు హాజరై మాట్లాడారు. గర్భిణీలకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకాహారం గురించి వివరించారు. పౌష్టిక ఆహార లోపం వల్ల రక్తలేమి ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత గురించి తెలుసుకోవాలన్నారు. కిషోర బాలికలను ఐరన్ లోపం గురించి సరైన వయస్సులో సరైన పోషక ఆహారం చాలా ముఖ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ పురుషోత్తం అంగన్‌వాడీ టీచర్లు సుజాత, లక్ష్మి, జనాబాయి, రాంబాయిలు పాల్గొన్నారు.

ఓటు హక్కు ఎంతో విలువైనది



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 23: ఓటు హక్కు ఎంతో విలువైనదని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు ఓటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే బూత్ లెవల్‌లో సరిచేసుకోవాలన్నారు. ఇందులో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

'నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడుదాం'

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 23: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా, కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటాలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మడావిగణేష్ పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్య కాషాయీకరణ, నూతన విద్యా విధానం వ్యతిరేకంగా పోరాడుదాం అని పేర్కొన్నారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం'

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 23: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌ల 93వ వర్ధంతిని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ అగ్గిమల్ల సాయిచరణ్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుక్‌దేవ్‌లు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పూసంసచన్, కోళ్లపాక సాయిరాం, రౌత్ కార్తిక్, గణేష్, నితేష్, సాయిల్, శివ, కార్తిక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు

ఇంద్రవెల్లి, మార్చి 23: అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దుబ్బాక సునీల్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న టగ్రే ఇందల్‌సింగ్ మడావి ఆనంద్‌రావు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి రూ.9,140 విలువ గల మద్యంను స్వాధీనం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్, తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమం కోసం పాటుపడాలి

మావల, మార్చి 23: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు కూడా రైతు సంక్షేమం కోసం పాటుపడాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కిసాన్ కాంగ్రెస్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తాంసిలో ఈదురు గాలులు.. నేలకొరిగిన పంటలు

తాంసి రూరల్, మార్చి 23: తాంసి మండలంలో శనివారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో భారీగా ఈదురు గాలులు వీచాయి. దీంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

ప్రస్తుత డ్రామాలన్నీ ప్రజలను మభ్యపెట్టేందుకే

● నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర మంత్రి సీతక్క



ఖానాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సీతక్క



కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన కార్యకర్తలు

ఖానాపూర్, మార్చి 23 : బయట జరుగుతున్న డ్రామాలన్నీ ప్రజలను మభ్యపెట్టేందుకేనని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఖానాపూర్ మండల కేంద్రంలోని జేకే ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌లతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఇక బీఆర్ఎస్ పాలన సమయం స్వర్ణయుగం అంటూ ఆ పార్టీలో చేరిన బీఎస్పీ పాత నాయకుడు ఎన్నికల వేళ ఆ పార్టీకి వ్యతిరేకంగా ఎందుకు పార్టీ పెట్టారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇలా ప్రతిసారి ఎన్నికలు వచ్చిన సమయంలో బీఆర్ఎస్‌కు, బీజేపీకి ప్రజలను ఏదో ఒక అంశంలో మభ్యపెట్టడం అలవాటేనన్నారు. అక్షింతలు మనకిచ్చి అధికారం వాళ్లు కావాలనుకుంటున్నారని అటువంటి బీజేపీని ప్రజలు నమ్మవద్దని దేశంలో పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలకు చెందిన వందల కోట్ల బకాయిలను మాఫీ చేసిన కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ మాఫీ ఒక్క రైతుకు కూడా ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో నియోజకవర్గానికి 3,500ల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ చేసిన ఉపాధి హామీ చట్టం నేడు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు కారణమన్నారు. స్మశాన వాటిక నిర్మాణం, పల్లె ప్రకృతి వనాల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ప్రతి నిరుపేదలకు ఉపాధి కల్పన లాంటి ఎన్నో అభివృద్ధి పనులకు ఆనాడు సోనియమ్మ తెచ్చిన ఉపాధి హామీ చట్టమే కారణమన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉంటే అందులో ఖానాపూర్ ఒక్క నియోజకవర్గంలోనే కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రకారం బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల కంటే కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో రెండు లక్షల 50 వేల ఓట్లు వెనుకబడి ఉందన్నారు. ఆ లోటును పూడ్చుకొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుపొందాలంటే ఖచ్చితంగా అంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. అందులో భాగంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కాంగ్రెస్‌లో చేరే ఇతర పార్టీల నాయకులను వ్యతిరేకించవద్దని కార్యకర్తలకు హితువు పలికారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎనలేని అభిమానమని సీతక్క స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్‌లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతిగా పంపాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.

రాథోడ్ రమేష్‌ని పార్టీలోకి రానీయం : ఎమ్మెల్యే బొజ్జు

మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ని పార్టీలోకి రానీయమని అతడో చెత్త నాయకుడంటూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంత్రి సీతక్క సమక్షంలో మాట్లాడిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల వేళ రమేష్ రాథోడ్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఇక్కడ కాదని రాజధానిలో కూర్చుని రాజకీయం చేస్తున్నాడని మండిపడ్డారు. ఆయనతోనే స్థానికంగా హిందూ ముస్లింల మధ్య గొడవలు, లంబాడా, గోండుల మధ్య వివాదాలు నెలకొన్నాయని ఆరోపించారు. నా నియోజకవర్గంలో ఇతరులు వేలు పెడితే చూస్తూ ఊరుకోనన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత నాలో చాలా మార్పును చూస్తారన్నారు. నాకు పనిచేసింది ఎవరు...? పని చేయనిది ఎవరో తనకు బాగా తెలుసన్నారు. బయట నుంచి ఎంత మంది వచ్చినా కార్యకర్తలు ఆందోళన చెందవద్దన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో గత 33 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఎమ్మెల్యేగా గెలవలేదని ఎన్నికల ముందు తాను క్షేత్రస్థాయిలో ముమ్మరంగా పర్యటించి ఆరా తీస్తే భయంకరమైన నిజం తెలిసిందన్నారు. వెన్నుపోటు, కోవర్టు రాజకీయాలే ఖానాపూర్‌లో కాంగ్రెస్ ఓటమికి ఇన్ని రోజులు కారణమయ్యాయని తేలిందన్నారు. ఇక్కడ ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు లేదా ఇన్‌చార్జి మంత్రి సీతక్కల ద్వారా మాత్రమే జరుగుతుందన్నారు. కార్యకర్తలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఆనాడు కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయని నాయకులు నేడు ఓట్లు అడిగేందుకు మళ్లీ వస్తే గట్టిగా సమాధానం చెప్పాలన్నారు. ఎక్కడ ఏ పని చేసినా ఎవరికి పర్సంటేజ్ ఇవ్వవద్దని తాను తన కార్యకర్తలకు ఇదివరకే చెప్పానన్నారు. ఎవడు డబ్బులు అడిగినా వదిలేది లేదన్నారు. నాకు ఏ పనిలో పర్సంటేజ్ అవసరం లేదని నాణ్యమైన పనులు మాత్రమే చేసి ఆదర్శంగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే ఫోన్ ఎత్తడం లేదని టైం ఇవ్వడం లేదని కార్యకర్తలు ఆందోళన చెందవద్దని తాను పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి గ్రామంలో గడప గడపకు తిరిగి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరిరావు మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్, బీజేపీల నుండి కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులకు మంత్రి సీతక్క కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, కడెం ఎంపీపీ అలెగ్జాండర్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, పార్లమెంట్ ఆశావాహ అభ్యర్థులు ఆత్రం సుగుణ, ఆత్రం భాస్కర్, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, జిల్లా నాయకులు యూసుఫ్ ఖాన్, తోట సత్యం, సతీష్ రెడ్డి, కిషోర్ నాయక్, దుర్గాభవానితో పాటు ఖానాపూర్, పెంబి, కడెం, దస్తూరాబాద్, జన్నారం, ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలానికి చెందిన పార్టీ అధ్యక్షులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలేఖ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

గత నెల 8వ తేదీన ఖానాపూర్ పట్టణంలో నడిరోడ్డుపై అత్యంత దారుణంగా హత్యకు గురైన శెట్‌పల్లి అలేఖ్య కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో గల అలేఖ్య నివాసానికి వచ్చిన మంత్రి సీతక్క వారి కుటుంబానికి పరామర్శించారు. ఆమె వెంట డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, స్థానిక మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ స్థానిక నాయకులు ఉన్నారు.

పదేళ్ల పాటు కాంగ్రెస్‌కు ఢోకా లేదు

● కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, మార్చి 23: వచ్చే పదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి డోకా లేదని ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వంద రోజుల్లోనే ఐదు హామీలు అమలు చేసిం దన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అందరు చేతి గుర్తుకే ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మా సంతోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, పార్లమెంట్ కో ఆర్డినేటర్ షెడ్మకి ఆనంద్‌రావు,బాయిన్‌వార్ గంగారెడ్డి, గడ్డం జగదీశ్‌రెడ్డి, నిమ్మల ప్రభాకర్, మునిగెల విఠల్, కిజర్‌పాషా, ఖయ్యూమ్, సయ్యద్ షాహిద్‌ఆలీ, సుధాకర్ గౌడ్, బాసాసంతోష్, మహిపాల్‌రెడ్డి, పోతన్న, బూర్ల శంకరయ్య, మోరేష్, దర్శనాల చంటి తదితరులు పాల్గొన్నారు.

పట్టించుకోని అధికారులు.. మరమ్మతులు చేసుకున్న రైతులు



ఎస్ఆర్ఎస్పీ కాలువలో రైతులు చేపట్టిన మరమ్మతులు

లక్ష్మణచాంద, మార్చి 23 : ప్రభుత్వం, ఎస్ఆర్ఎస్పీ అధికారులు పట్టించుకోకపోవటంతో రైతులే స్వయంగా మరమ్మతులు చేపట్టి వినూత్న నిరసన చేసిన ఘటన మండలంలోని మునిపెల్లిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఆర్ఎస్పీ డి-16 కాలువకు సంబంధించి పార్‌పెల్లి శివారు నుండి మునిపెల్లి వరకు ఉన్న ఉపకాలువ పిచ్చి మొక్కలు, చెత్తా చెదారంతో నిండి సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యకు సంబంధించి గతంలో పలుమార్లు వివిధ దినపత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ వార్తలను అధికారులు, ప్రజాప్రతినిధులు చదివి వదిలేశారే తప్పా ఏనాడూ రైతుల సమస్య గురించి పట్టించుకోలేదు. పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ నిధులు లేవని సాకు చెప్పి తప్పించుకున్నారు. ఈ కుంటి సాకులు విన్న రైతులు ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు ఏమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. వైఎస్ఆర్ పాలనలో వేసిన సిమెంట్ లైనింగ్ అంతాకూడా ఎక్కడికక్కడ చెడిపోయింది. ఆ తరువాత ఈ కాలువలకు ఎలాంటి నిధులు కేటాయించకపోగా, ఈ కాలువలు పట్టించుకునే నాథుడే లేడు. ఇకనైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని రైతులు కోరుతున్నారు. ఈ వినూత్న నిరసనలో రైతులు మేదరి భూమేష్, శ్రీనివాస్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై డీఈవోను కలిసిన పీఆర్టీయూ



డీఈవోను కలిసి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖ

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 23 : జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డిని పలు ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలపై పీఆర్టీయూ తెలంగాణ నిర్మల్‌జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న, వి.రవిరాజ్‌ల ఆధ్వర్యంలో కలిశారు. సర్దుబాటు అనే పేరుతో ఉపాధ్యాయులను దూర ప్రాంతాలకు పంపడం జరిగింది. వారు తిరిగి అదే పాఠశాలలో పనిచేయాలని, అనేక మంది అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులు ఉన్నప్పటికీ స్కూల్ అసిస్టెంట్లకు చీఫ్ సూపరింటెండెంట్లుగా, డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. అట్టి వారిని తక్షణమే తొలగించి అర్హులైన ప్రధానోపాధ్యాయులకు పరీక్షల నిర్వహణ అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. జిల్లాలోని అన్ని మండలాలకు కొందరు మందిని ప్రధానోపాధ్యాయులను ఎంఈవోలుగా సర్దుబాటు చేయడంతో వారికి పనిభారంతో అనేక పొరపాట్లు దొర్లుతున్నాయి. ప్రతి పాఠశాలకు విద్యార్థులకు కావాల్సిన మౌలికవసతుల ఏర్పాటుకై కృషి చేయాలని కోరడం జరిగింది. డీఈవో వీటన్నింటిపై సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తారని జరిగింది. పీఆర్టీయూ తెలంగాణ జిల్లా శాఖ పక్షాన ప్రాతినిధ్యం వహించిన కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బి. శంకర్, నాయకులు అడప గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు హోలీ సంబరాలు

కుంటాల, మార్చి, 23: మండలంలోని కల్లూర్ గ్రామంలో గల వాసవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ముందస్తు హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రసాయన రంగులు వాడకుండా పర్యావరణానికి మేలు కలిగే రంగులు మాత్రమే వాడాలని ప్రిన్సిపాల్ సూచించారు.

సరస్వతీ శిశు మందిర్‌లో హోలికా దహనం

ముథోల్, మార్చి 23 : ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల, రవీంద్ర ఉన్నత పాఠశాల, అక్షరలో శనివారం ముందస్తు హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హోళికా దహనం చేశారు. అనంతరం ఒకరికొకరు సహజ సిద్ధమైన రంగులను చల్లుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులురంగోలి విశిష్టతను తెలియజేశారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన

నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు



సీఎంను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంకు పుష్ప గుచ్చం అందించి సన్మానించారు. సీఎంను కలిసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ నేరెళ్ల వేణు, కాంగ్రెస్ నాయకుడు అర్జుమాన్ అలీ ఉన్నారు. కే. శ్రీహరి రావు ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

'గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి'



నల్లుర్తిలో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమం

మామడ, మార్చి 23 : గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ వనతి అన్నారు. శనివారం మండలంలోని నల్లుర్తి గ్రామంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతిరోజు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి బాలింతలు, గర్భిణీలు, పిల్లలు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి నెల ప్రమంత తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. బాలింతలు నార్మల్ డెలివరీ అయ్యేందుకు ఆరోగ్య పరమైన చికిత్సలు ప్రాథమిక ఆరోగ్య సెంటర్‌లో చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాములు, ఆరోగ్య సిబ్బంది గంగామణి, ఆశా సునీత, తదితరులు పాల్గొని గ్రామంలోని తల్లులకు, గర్భిణీలకు పోషక పదార్థాలు, వాటి ఉపయోగాలు, పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు.



పోషణ్ పక్వాడ నిర్వహిస్తున్న దృశ్యం

భైంసా రూరల్, మార్చి 23 : మండలంలోని బడ్గాం గ్రామంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మ నివ్వవచ్చని భారతి అన్నారు. మహిళలకు రక్తహీనత నుంచి కాపాడుకోవాలంటే ఆకు కూరగాయలు, చిరుధాన్యాలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

హోలీ వేడుకల్లో

సహజ సిద్ధమైన రంగులనే వినియోగించాలి



మోదుగ పువ్వులతో రంగును తయారు చేస్తున్న విద్యార్థులు

భైంసా, మార్చి 23 : హోలీ వేడుకల్లో రసాయనాలతో చేసిన రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులనే వినియోగించాలని భైంసా మండలం చింతల్‌బోరి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. శనివారం పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి రసాయన రంగుల వాడకం ద్వారా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. సహజ సిద్ధమైన రంగుల వినియోగం ద్వారా కలిగే ప్రయోనాలను వివరించారు. ప్రధాన కూడలీల్లో మోదుగ పువ్వులతో రంగులు తయారు చేసి పంపిణీ చేశారు. గ్రామ యువజన సంఘాలతో బేటి అయ్యి రసాయన రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులనే వినియోగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

నిర్మల్ టౌన్: నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠ శాలలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... హోలీకి ఉన్న చారిత్రక ప్రాముఖ్యతను, దానిని విద్యార్థులందరూ అత్యంత జాగ్రత్తతో జరుపుకోవాలన్నారు. ప్రకృతి సిద్ధ రంగులతో హోలీని జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు మాట్లాడుతూ... హోలీని పిల్లలందరూ ఆనందోత్సాహాలతో, ఎటువంటి హాని జరుగకుండా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు హోలీ పద ఆకృతిలో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లోపం.. ప్రయాణికులకు శాపం

● మార్గ మధ్యంలో నిలిచిపోతున్న బస్సులు

భైంసా, మార్చి 23 : ఇక్కడి బస్సు డిపో అధికారుల నిర్వాహణ, పర్యవేక్షణ లోపాలు ఆర్టీసీ ప్రయాణికులకు శాపంగా మారుతున్నాయి. కండీషన్‌లో లేని బస్సులు, సక్రమంగా పనిచేయని టిమ్స్ మిషన్లతో ఏర్పడుతున్న సమస్యలను నివారించడంలో అధికారులు విఫలమవుతుండటంతో ప్రయాణికులు అవస్థలు పడాల్సి వస్తోంది. భైంసా బస్సు డిపో పరిధిలో 49 అద్దె బస్సులు, 27 సంస్థ బస్సులు కలిపి మొత్తం 76 బస్సులున్నాయి. అయితే పలు సంస్థ బస్సులతో పాటు అద్దె బస్సుల నిర్వాహణ సక్రమంగా లేకపోవడం మూలంగా సమస్యలు ఏర్పడుతున్నాయి. పలురూట్లలో బస్సులు సరియైన కండీషన్ లేక మార్గమధ్యంలో మొరాయించి నిలిచిపోతున్నాయి. శనివారం భైంసా డిపోకు చెందిన అద్దె బస్సు ఒకటి పట్టణ సరిహద్దు ప్రాంతంలో మొరాయించి నిలిచిపోయింది. మధ్యాహ్నం వేళలో బస్సు మొరాయించి నిలిచిపోవడంతో అందులోని ప్రయాణికులు మండుటెండలో పడరాని పాట్లు పడ్డారు. అర్ధగంట పాటు ప్రయాణికులు ఎండలోనే మరో బస్సు కోసం నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బస్సులతో పాటు టిమ్స్‌మిషన్లు సక్రమంగా పనిచేయక సమస్యలు నెలకొంటున్నాయి. మార్గమధ్యంలో టిమ్స్ మిషన్లు పనిచేయక పోవడం, ప్రింటింగ్ అవ్వకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. శుక్రవారం నిజామాబాద్ వెలుతున్న డిపో బస్సు టిమ్స్ మిషన్ పనిచేయకపోవడంతో నాందేడ్ క్రాస్ రోడ్డ వద్ద నిలిపివేసారు. డిపో అధికారులు మరో టిమ్స్ మిషన్ తీసుకొని వచ్చి సంబంధిత బస్సు కండక్టరుకు అందించేంత వరకు బస్సు అక్కడే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా డిపో పరిధిలో కండీషన్‌లోని బస్సులు, సక్రమంగా పనిచేయని టిమ్స్ మిషన్లతో అను నిత్యం ఏదో ఒక రూట్‌లో సమస్యలు ఏర్పడుతుండటంత ప్రయాణికులు అగచాట్ల పాలుకావాల్సి వస్తోంది. ఉన్నతాధికారులు సమస్యలను పరిష్కరించి ప్రయాణికులు అవస్థలు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 38.6 కనిష్ఠం 23.3



నిర్మల్
జిల్లా వార్తలు
8
ఆదివారం 24 మార్చి 2024



కాంగ్రెస్ ప్రచారం షురూ!



- ఎంపీ అభ్యర్థి ఖరారు కాకున్నా.. మొదలైన ప్రచారం
- ఎన్నికల వైపు కేడర్ సమాయత్తం
- రాష్ట్ర మంత్రి, అగ్రనేతల విస్తృత పర్యటనలు
- చేరికలే లక్ష్యంగా జోరుగా కార్యక్రమాలు

నిర్మల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : లోక్‌సభ అభ్యర్థి ఇంకా ఖరారుకానప్పటికీ.. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారాన్ని ఎదుటి పార్టీల కన్నా ముందుగానే మొదలుపెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఓ వైపు ఆ పార్టీకి చెందిన ఇన్‌చార్జీ మంత్రితో పాటు టీజేఎస్ అధినేత కోదండరాం తదితరులు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల వైపు కేడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. దీంతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలను తమ పార్టీలో చేర్చుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ విసురుతున్న వలకు బీఆర్ఎస్ నేతలంతా చిక్కుకుంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ కేడర్ నుంచి వ్యతిరేకత ఎదురవుతున్న నాయకుల విషయంలో మాత్రం అచితూచిగా వ్యవహరిస్తోంది. దీంతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లాస్థాయి సీనియర్‌లందరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడమే ప్రస్తుతం ప్రధానలక్ష్యంగా పెట్టుకుందంటున్నారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో పాటు నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎర్రవోతు రాజేందర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలతో పాటు తదితరులందరినీ తమ పార్టీలో చేర్చుకొని లక్ష్య సాధనవైపు ప్రయనిస్తోంది. కొద్దిరోజుల్లోనే జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయడమే తన ధ్యేయంగా పెట్టుకుంది. ఇప్పటికే చాలా మంది ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి క్రమంలో రాబోయే ఎన్నికల వైపు జనం దృష్టిని మరలించి కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. దీనికి అనుగుణంగా మంత్రి సీతక్క ఇప్పటికే జిల్లాలో పలుసార్లు పర్యటించినప్పటికీ ఎన్నికలే లక్ష్యంగా ఆమె శని, ఆదివారాల్లో నిర్మల్ జిల్లా పర్యటనను కొనసాగిస్తోంది. శనివారం ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రి సీతక్క ఎమ్మెల్యే బొజ్జులు నాయకులు, కార్యకర్తలతో కలిసి సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఆదివారం ముథోల్ నియోజకవర్గంలో ఆమె పర్యటించబోతున్నారు. మంత్రి సీతక్క పర్యటన ఇలా కొనసాగుతుండగానే టీజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ఆదివారం జిల్లాలో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థి గెలుపు కోసం ఆయన పార్టీ కేడర్‌నే కాకుండా ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులతో సమావేశం నిర్వహించనున్నారు. కోదండరాం మూడు నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. దీని కోసం గాను ఆ పార్టీ నేతలు ప్రత్యేకరోడ్ మ్యాప్‌ను సైతం రూపొందించారు.

జిల్లాలో మంత్రి సీతక్క విస్తృత పర్యటన

కాగా రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్న నినాదంతో జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క జిల్లావ్యాప్తంగా విస్తృత స్థాయిలో పర్యటిస్తున్నారు. ఆమె పార్టీ అభ్యర్థిత్వం ఖరారుకానప్పటికీ కేడర్‌ను ముందుగానే సమాయత్తం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. నిర్మల్ జిల్లాలో చేరికల పర్వం జోరుగా సాగుతున్న క్రమంలో ఈ అంశాన్ని లక్ష్యంగా చేసుకొని ఇక విస్తృతస్థాయి సన్నాహక సమావేశాలకు ఆమె కార్యాచరణ రూపొందించారు. దీనికి అనుగుణంగానే శనివారం అటు ఖానాపూర్‌లోనూ ఇటు నిర్మల్‌లోనూ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించి వారందరికి దిశానిర్దేశం చేశారు. ఆదివారం కూడా మంత్రి సీతక్క జిల్లాలోనే పర్యటించనున్నారు. ముథోల్ నియోజకవర్గంలో ఆమె పర్యటించి కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్నారు. ఓ వైపు సీతక్కతో పాటు మరోవైపు డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అలాగే ప్రొఫెసర్ కోదండరాంలు కూడా ఉద్యోగులు, మేధావులతో సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా కోరనున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పాలనలో కొనసాగిన నియంతృత్వ పోకడలు, పాలన పరమైన వైఫల్యాలను కోదండరాం వివరిస్తూ మేధావుల మద్దతును కూడగట్టాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు.

చేరికలపైనే సీరియస్‌గా నజర్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఆ పార్టీ మంత్రి సీతక్క ద్వారా జిల్లావ్యాప్తంగా ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని చేపట్టిందంటున్నారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీపీలను ఆ పార్టీ టార్గెట్‌గా చేస్తోంది. ఈ టార్గెట్‌లో భాగంగానే ఇప్పటికే చాలా మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా మరింత మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. లోక్‌సభ ఎన్నికల వరకు నిర్మల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందంటున్నారు. అయితే రోజు రోజుకూ నాయకులు, కార్యకర్తలంతా పార్టీకి రాజీనామాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడాన్ని బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని అంటున్నారు.

ప్రొఫెసర్ కోదండరాం సైతం..

ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి గెలుపు కోసం ప్రొఫెసర్ కోదండరాం రంగంలోకి దిగారు. ఉద్యోగులు, మేధావులు, పెన్షనర్లు, విద్యావంతులు, నిరుద్యోగుల మద్దతును కూడగట్టేందుకు ప్రొఫెసర్ కోదండరాం ఇక సీరియస్‌గా తన యాక్షన్‌ప్లాన్‌ను అమలు చేయబోతున్నారు. ఇందులో భాగంగానే ఆయన ఆదివారం నిర్మల్ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఖానాపూర్, నిర్మల్‌లలో ఆయన సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు, ఉద్యోగులు, పెన్షనర్లకు జరిగిన అవమానాలు, వేధింపులు తదితర అంశాలను లక్ష్యంగా చేసుకొని ఆయన ప్రసంగించనున్నారు. కోదండరాం పర్యటనలు కాంగ్రెస్ పార్టీకి ఆశించిన మేరకు కలిసి వస్తాయంటున్నారు. అభ్యర్థిత్వం ఖరారుకానప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల కన్నా ఓ అడుగు ముందుకు వేసి తన జోరును కొనసాగిస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

కన్నుల పండువగా వసంతోత్సవ వేడుకలు



ఉత్సవమూర్తులకు చక్రస్నానం

భైంసా, మార్చి 23 : పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి 18వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భక్తుల కోలాహలం మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. వేడుకలలో భాగంగా శనివారం నిర్వహించిన వసంతోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఉదయం వేదపండితులు ఆలయప్రాంగణంలో మహాపూర్ణాహుతిని మంత్రోశ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. భక్తులు గోవింద నామ స్మరణ చేస్తూ యాగశాల చుట్టు భారీ సంఖ్యలో ప్రదక్షిణలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులకు శోభాయాత్ర నిర్వహించారు. సుదర్శన పెరుమాళ్లమూర్తికి బ్రహ్మకలశంతో ఆలయ ప్రాంగణంలో భాజభజంత్రీలతో మధ్య ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులకు వసంతోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా పూజలు నిర్వహించి అభిషేకం, చక్రస్నానం నిర్వహించారు. పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేడుకలకు హాజరైన భక్తులు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవ వేడుకలను సంబరంగా నిర్వహించుకున్నారు.

సీఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత గడువులోగా అందజేయాలి : కలెక్టర్



సీఎంఆర్ బియ్యంపై సమీక్ష జరుపుతున్న కలెక్టర్

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : సీఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత గడువులోగా అందజేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. శనివారం పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వానాకాలం 2023-2024 సీఎంఆర్ బియ్యం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలన్నారు. మిలర్లు అధికారిక వింగ్స్ యాప్‌లో సీఎంఆర్ నమోదు వేగవంతం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, డీఎం శ్రీకళ, సంతోష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

పది పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం పట్టణంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పది పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



భగత్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళులు

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : దేశ స్వాతంత్ర్య సమరయోధులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్‌గురు సుఖదేవ్‌ల 93వ వర్ధంతి శనివారం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు నిర్వహించారు. భగత్‌సింగ్ భవనంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కే. రాజన్న వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ వారిని చిన్న వయసులో ఎదిరించి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా పోరాటం చేశారని కొనియాడారు. భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ చూపిన బాటలో యువత నడవాలని అదే అసలైన నివాళులన్నారు. నాయకులు మహేందర్, కే. లక్ష్మి, గంగామణి, కమల, తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటం : పీడీఎస్‌యూ

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : భగత్ సింగ్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానం రద్దుకు పోరాటం చేస్తామని పీడీఎస్‌యూ ప్రకటించింది. శనివారం భగత్ సింగ్ వర్ధంతి జీఎస్ఆర్ కళాశాలలో నిర్వహించారు. రాజ్‌గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రవీందర్, నీన్, ప్రభాస్, ఆదిత్య రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి నిర్వహించారు. జిల్లా కన్వీనర్ నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు నూతన జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టిందన్నారు. రవీందర్, సోఫీ మొహమ్మద్, ఇమ్రాన్, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తూ సేవ్ డెమోక్రసీ డే

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : జిల్లాకేంద్రంలో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సేవ్ డెమోక్రసీ డే నిర్వహించారు. కామ్రేడ్ భగత్‌సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల వర్ధంతి జరిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు తెలిపినట్లు నాయకులు నందిరామయ్య, డి.నూతన్‌కుమార్, రాజు తెలిపారు. ఢిల్లీ దిగ్బంధనం రైతు ఉద్యమ విరమణ సందర్భంగా కేంద్రం ఇచ్చిన రాతపూర్వక హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎం. హరిత, మహేందర్, భోజన్న, ఎన్. నర్సయ్య, కిరణ్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని మూడేళ్ల బాలుడి మృతి



ఖానాపూర్, మార్చి 23 : అజాగ్రత్త.. నిర్లక్ష్యం.. ఓ మూడేళ్ల చిన్నారి నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటన జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన సాధుల మహేష్ అనే వ్యక్తి నిర్మల్ జిల్లాలోని కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామంలో గత రెండు నెలలుగా ఆర్ఎంపీ వైద్యుడిగా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం బయటకు వెళ్లేందుకు కారును తీశాడు. అయితే కారును రివర్స్ తీసే క్రమంలో మహేష్ అత్యంత వేగంతో.. అజాగ్రత్తగా నడిపాడు. దీంతో అక్కడే తన ఇంటి ముందు ఆడుకుంటున్న అదే గ్రా మానికి చెందిన మోతె నర్సయ్య కుమారుడైన మహర్షి (3) అనే బాలుడిని ఒక్క సారిగా ఢీకొట్టింది. కారు వెనక టైర్లు మహర్షిపై ఎక్కడంతో ఆ బాలుడు అక్కడి కక్కడే మృతి చెందాడు. మహర్షి తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కడెం ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి కేసు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా.. ప్ర మాదానికి కారణమైన మహేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రాహుల్‌గాంధీది త్యాగాల కుటుంబం

- ఈసారి రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సీతక్క



పస్పుల వంతెనను పరిశీలిస్తున్న మంత్రి సీతక్క, పక్కన ఎమ్మెల్యే బొజ్జు

నిర్మల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : దేశంలో రాహుల్‌గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శనివారం సాయంత్రం నిర్మల్‌లో నిర్వహించిన నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ను కుటుంబ పార్టీగా బీజేపీ అభివర్ణించడం సరికాదన్నారు. కేవలం మతం పేరిట దేవుడి పేరిట రాజకీయాలు చేస్తూ బీజేపీ లబ్ధిపొందుతుందన్నారు. ప్రజలను మభ్యపెడుతూ వరుసగా రెండు సార్లు అధికారం దక్కించుకున్న బీజేపీ మరోసారి ప్రజలను మోసగించేందుకు కొత్త కొత్త డ్రామాలకు తెరలేపుతోందన్నారు. కానీ రాహుల్‌గాంధీ కుటుంబం ఈ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ చనిపోతే ఆయన కూతురు ఇందిరాగాంధీ వచ్చిందన్నారు. ఆమె చనిపోయిన తర్వాతనే ఆమె కుమారుడు రాజీవ్‌గాంధీ వచ్చారన్నారు. రాజీవ్‌గాంధీ చనిపోయాక పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే ఇద్దరు చిన్న పిల్లలను పట్టుకొని పార్టీని కాపాడుకునేందుకు సోనియాగాంధీ వచ్చారన్నారు. ఏ రోజు కూడా ఆ కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకొని పదవులను పొందలేదన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలో కేంద్రంలో మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఆమె ప్రధాని పదవిని తీసుకోలేదన్నారు. అంతటి త్యాగాల కుటుంబమైన రాహుల్ గాంధీ కుటుంబంపై బీజేపీ ఆరోపణలు అర్థ రహిత మన్నారు. ఈసారి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీతక్క కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని కష్టపడి పని చేసే వారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందన్నారు.

అల్లోలను కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. నిర్మల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భూ కబ్జాలకు పాల్పడిన అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డిని కాంగ్రెస్‌లోకి రానివ్వబోమన్నారు. చెరువులు, భూములను కబ్జా చేసి అధికారంలో ఉన్న పార్టీలోకి వస్తామంటే ప్రజలు ఒప్పుకోరన్నారు. ఇటీవల అల్లోల కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ మీడియాలో వార్తలు వస్తున్న నేపథ్యంలో కార్యకర్తలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. అధికారంలో ఉండగా అక్రమాలకు పాల్పడిన అల్లోలను కాంగ్రెస్ ఎట్టి పరి స్థితుల్లోనూ రానివ్వదని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

పస్పుల వంతెనను పరిశీలించిన మంత్రి సీతక్క

పెంబి : మండలంలోని పస్పుల వంతెన వర్షాలకు కొట్టుకు పోవడంతో శనివారం పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... త్వరలోనే వంతెనను నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే సిరిచెల్మ రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామ ప్రజలు విన్నవించగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతానన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ప్రజలు చాలా నష్టపోయారన్నారు. వెంటనే నాణ్యతతో కూడిన వంతెన నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీహరిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల స్వప్నిల్‌రెడ్డి, తులాల శంకర్, గుగ్గిళ్ల భూమేష్, ఖానాపూర్ మున్సిపల్ ఛైర్మన్ రాజుర సత్యం, పుప్పాల శంకర్, దేవేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి : అదనపు కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నిర్మల్ అర్బన్, మార్చి 23 : స్థానిక సంస్థలు ఈ నెలాఖరులోపు వంద శాతం పన్నులు వసూలు చేయాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్ డివిజన్ రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో పది అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 31లోపు వంద శాతం పన్నుల వసూలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత కారణంగా గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పనిచేయకుండా ఉన్న బోర్‌వెల్స్, చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి గ్రామ పంచాయతీలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రత నుంచి రక్షణకు త్రాగునీటి సౌకర్యం, టెంట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నర్సరీల్లో మొక్కల సంరక్షణకు గ్రీన్‌షెడ్ నెట్స్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా వంద రోజుల ఉపాధిని కల్పించాలని, గ్రామ పంచాయతీలకు సంబంధించిన 40 రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ని ఖచ్చితంగా అమలు చేయాలని, రాజకీయ పార్టీల ప్రచారాలకు సంబంధించిన పోస్టర్లను, ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అధికారులంతా సమయానుకూలంగా సక్రమంగా తమ విధులను నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సందీప్, తహసీల్దార్లు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు జిల్లా కేంద్రానికి ప్రొఫెసర్ కోదండరాం రాక

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : నిర్మల్ జిల్లాకు ఆదివారం ప్రొఫెసర్ కోదండరాం రానున్నట్లు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏ. విజయ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పెన్షనర్ల సంఘ భవనంలో మధ్యాహ్నం 2:30 గంటలకు పెన్షనర్ల సమస్యలు - ప్రభుత్వ విధానాలపై జరిగే సదస్సులో పాల్గొంటారని తెలిపారు. పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, రైతులు, కార్మికులు, ప్రజలు హాజరు కావాలని కోరారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఎంసీ లింగన్న పాల్గొన్నారు.

బెల్‌తరోడాలో మద్యం పట్టివేత



పట్టుకున్న మద్యంతో పోలీసులు

తానూర్, మార్చి 23 : మండలంలోని బెల్‌తరోడా గ్రామంలో మద్యం పట్టుకున్నట్లు ఎస్సై లోకం సందీప్ అన్నారు. గ్రామానికి చెందిన యోగేష్ యొక్క కిరణ షాపులో తనిఖీ చేయగా రూ. 19,780 విలువ గల 33లీటర్ల మద్యం పట్టుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

నర్సాపూర్ (జి), మార్చి 23 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు చీఫ్ సూపరింటెండెంట్ సదానందం, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ డీఎల్ఎన్ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మిగతా మూడు పరీక్షలు ఈ నెల ఆఖరు నాటికి ముగుస్తాయని తెలిపారు.

'పది' పరీక్షకు 16 మంది గైర్హాజరు

నిర్మల్ కల్చరల్, మార్చి 23 : పది పరీక్షకు జిల్లాలో శనివారం 16 మంది గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. గణితం పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన గ్రామీణ సీఐ

నర్సాపూర్(జి), మార్చి 23 : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను శనివారం గ్రామీణ సీఐ శ్రీనివాస్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేసుల వివరాలు వాటి పురోగతిపై ఎస్సై మునిగెల హన్మాండ్లును అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవీందర్‌రెడ్డి, మహేందర్, సంతోషి, శ్రీనివాస్, శాహీద్‌లు పాల్గొన్నారు.